క్లుప్తంగా

తల్లిదండ్రులతో ఓటు వేయించండి

హసన్‌పర్తి: ఈనెల 30వ తేదీన జరగనున్న శాసనసభ ఎన్నికల్లో తమ తల్లిదండ్రులతో ఓటు వేయించాలని విద్యార్థులకు సీడబ్ల్యూసీ సభ్యుడు దామోదర్ సూచించారు. హసన్‌పర్తి మండలం భీమారం పాఠశాలలో 'అమ్మ నాన్నలు.. ఇవ్వండి హామీ' అనే కరపత్రాన్ని విడుదల చేశారు. సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం జరిగిన సమావేశంలో దామోదర్ మాట్లాడారు. తల్లిదండ్రులతో ఓటు వేయించడం పిల్లలు బాధ్యతగా తీసుకోవాలన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు ఓ ఆయుధమని పేర్కొన్నారు. సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు నాగులం నర్సయ్య, కార్యదర్శి తేరాల యుగంధర్, కార్యవర్గ సభ్యులు సాంబయ్య, రాజేందర్, దూలం రాజేందర్ పాల్గొన్నారు.

స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

మామునూరు: శాంతియుత వాతావరణంలో ఓటర్లు ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవడమే కేంద్ర సాయుధ బలగాలు, స్థానిక పోలీసుల ధ్యేయమని ఇన్‌స్పెక్టర్ క్రాంతికుమార్ అన్నారు. ఎన్నికల నేపథ్యంలో మామునూరు ఏసీపీ సతీష్ ఆదేశాల మేరకు సమస్యాత్మక గ్రామాలైన అల్లీపురం, తిమ్మాపురం, మామునూరు గ్రామాల్లో ఎస్సైలు కృష్ణవేణి, ప్రమోద్ ఆధ్వర్యంలో స్పెషల్ పోలీసులు శనివారం కవాతు నిర్వహించి, శాంతిభద్రతలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా క్రాంతికుమార్ మాట్లాడుతూ ఈనెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చూడాలని ప్రజలను కోరారు.

'సహృదయ'లో ఆత్మీయ సమ్మేళనం

కాజీపేట: ప్రశాంత్‌నగర్ సహృదయ అనాథ ఆశ్రమంలో 76వ ఎన్‌సీసీ డే ఉత్సవాలను పురస్కరించుకుని కేడెట్లుతో పాటు ఆర్మీ అధికారులు శనివారం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఏహెచ్‌ఎస్ ఖులైవాడ, మాస్టర్‌జీ డిగ్రీ కళాశాల ఎన్‌సీసీ కేడెట్లు వృద్ధులతో ఆత్మీయంగా గడపడంతో పాటు వారి కనీస అవసరాలను గుర్తించి ఆర్థికంగా చేయూతనందించారు. కార్యక్రమంలో కమాండింగ్ అధికారి మేజర్ రేవతి ప్రభాకరన్, సుబేదార్ రమణారావు, జేసీఐ సుజితాదేవి, జేఎస్‌ఓ భాగవతి, ధర్మారావు, నరేందర్, వినయ్, ప్రకాశ్, నాయక్, చేతన్, విజయ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే, ఆశ్రమంలోని వృద్ధులకు అనురాగ్ వెల్ఫేర్ సొసైటీ చైర్మన్ అనితారెడ్డి దుప్పట్లు పంపిణీ చేశారు.

మార్కెట్‌పై అవగాహన పెంచుకోవాలి


విద్యార్థుల వద్ద కూరగాయలు కొనుగోలు చేస్తున్న జోగిరెడ్డి, జయపాల్‌రెడ్డి, ఇందిర

మామునూరు: పంట సాగు విధానం, విక్రయాలు, మార్కెట్ పనితీరుపై విద్యార్థులు తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైన ఉందని టీఎస్ఎస్పీ రిటైర్డ్ పోలీసు అధికారుల వెల్ఫేర్ సొసైటీ ప్రధాన కార్యదర్శి ఇనుగాల జోగిరెడ్డి సూచించారు. ఈమేరకు ఖిలా వరంగల్ మండలం తిమ్మాపురం పెన్షన్‌పురంలోని పారామౌంట్ ఇంగ్లిష్ మీడియం స్కూల్ ఆవరణలో ప్రిన్సిపాల్ విజయపాల్ రెడ్డి, ఇందిర ఆధ్వర్యంలో మోడల్ విజిటేరియన్ మార్కెట్‌ను శనివారం ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాజీ సర్పంచ్ పోశాల సదానందంతో కలిసి కూరగాయల మార్కెట్‌ను ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జమీల్, షకీల్, షేక్ అలీ, రాము తదితరులు పాల్గొన్నారు.

పనితీరు చూసి పట్టం కట్టండి


వర్ధన్నపేట: ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అరూరి రమేశ్


ఏనుమాములలో నమూనా ఈవీఎంతో ప్రచారం చేస్తున్న మహిళలు

- బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే అరూరి రమేశ్
- చుట్టపుచూపుగా వచ్చే పార్టీలు, నాయకులను ప్రజలు విశ్వసించొద్దు

వర్ధన్నపేట : ప్రజల తలలో నాలుక లాగా మెదిలే తన పనితీరును చూసి ప్రజలు మూడోసారి పట్టం కట్టాలని బీఆర్‌ఎస్ పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గ అభ్యర్థి, ఎమ్మెల్యే అరూరి రమేశ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని నీల గిరిస్వామి తండా, డీసీ తండా, గుబ్బేటి తండా, కోనాపురంతో పాటు పట్టణ కేంద్రంలో రమేశ్ శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీజేపీ, కాంగ్రెస్ నాయకులు అసత్య ప్రచారాలు చేసిన ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. నియోజకవర్గ కేంద్రాన్ని మున్సిపాలిటీ చేసి గతంలో ఎన్నడూ లేనివిధంగా ముఖ్యమంత్రి కేసీఆర్, మున్సిపల్ మంత్రి కేటీఆర్ సహకారంతో రూ.231.8 కోట్ల ప్రత్యేక నిధులు తీసుకువచ్చి అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినట్లు గుర్తుచేశారు. వర్ధన్నపేట నియోజకవర్గ ఓటరు తల ఎత్తుకునే విధంగా తాను పనులు చేశానని.. తలవంపులు తీసుకువచ్చే తప్పుడు పనులు చేయలేదని స్పష్టం చేశారు. కష్టపడి పనిచేసి ఈ స్థాయికి వచ్చానని, తన తండ్రి అరూరి గట్టుమల్లు పేరుతో ఫౌండేషన్ స్థాపించి నిరుపేదలైన విద్యార్థులకు ఉపాధి కల్పన కోసం కృషిచేస్తున్నానని చెప్పారు. కేవలం ఎన్నికలప్పుడే చుట్టపు చూపుగా వచ్చి పోయే పార్టీలు, నాయకులను ప్రజలు విశ్వసించొద్దని అన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, జిల్లా రైతుబంధు కోఆర్డినేటర్ ఎల్లావుల లలితాయాదవ్, రాష్ట్ర నాయకుడు ఏనుగుల రాకేష్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ ఆంగోత్ అరుణ తదితరులు పాల్గొన్నారు.

అరూరితోనే అభివృద్ధి: రిటైర్డ్ ఏసీపీ ఉదయ్‌కిరణ్

పర్వతగిరి : వర్ధన్నపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే అరూరి రమేశ్‌తోనే అభివృద్ధి సాధ్యమైందని రిటైర్డ్ ఏసీపీ అంబాల ఉదయ్‌కిరణ్ అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలోని అరూరి రమేశ్ క్యాంపు కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రమేశ్ కమీషన్ల కోసం పని చేయలేదని, ప్రజలకు సేవ చేసేందుకు పని చేశారన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే వర్ధన్నపేట నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నిలిపారని చెప్పారు. ముచ్చటగా మూడోసారి ప్రజలు అరూరి రమేశ్‌కు మద్దతు ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని, తద్వారా అరూరి మంత్రి అవడం ఖాయమని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కేఆర్ నాగరాజు పోలీసు అధికారిగా సేవలందించి నప్పటికి వర్ధన్నపేట ప్రజలతో మమేకం కాలేకపోయారన్నారు. బీఆర్‌ఎస్ ఎన్నికల ఇన్‌చార్జ్ బాబురావు, పీఏసీఎస్ చైర్మన్‌లు మోటపోతుల మనోజ్‌గౌడ్, గొర్రె దేవేందర్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రంగు కుమార్‌గౌడ్, వైస్ ఎంపీపీ ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు, మాజీ జెడ్పీటీసీలు మేడిశెట్టి రాములు, పంతులు, సర్పంచ్ వెంకన్న, బీఆర్‌ఎస్ నాయకులు వెంకట్రాజ్యం, శ్యామ్ పాల్గొన్నారు.


పర్వతగిరి: సమావేశంలో మాట్లాడుతున్న అంబాల ఉదయ్‌కిరణ్

అరూరికి ఆటో డ్రైవర్స్ యూనియన్ మద్దతు

మడికొండ : బీఆర్‌ఎస్ వర్ధన్నపేట అభ్యర్థి, ఎమ్మెల్యే అరూరి రమేశ్‌కు తమ సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు మడికొండ ఆటో యూనియన్ నాయకులు శనివారం ప్రకటించారు. కార్యక్రమంలో ధర్మసాగర్ పీఏసీఎస్ చైర్మన్ గుండ్రెడ్డి రాజేశ్వర్ రెడ్డి, 46, 64వ డివిజన్ల కార్పొరేటర్లు మునిగాల సరోజన, ఆవాల రాధికరెడ్డి, డివిజన్ల అధ్యక్షులు బొల్లికొండ వినోద్, దువ్వ శ్రీకాంత్, మడికొండ ఆటో యూనియన్ నాయకులు రాజు, పల్లపు రాజ్ కుమార్, వస్కుల రమేశ్, బరిగల కృష్ణమూర్తి, శివరాత్రి తిరుపతి, అరూరి బాబు, మహ్మద్ సలీం, జిట్ట సదానందం, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌కు గౌడ సంఘం మద్దతు

కరీమాబాద్ : బీఆర్‌ఎస్ పార్టీకి మద్దతు తెలుపుతున్నట్లు ఉర్సు కరీమాబాద్ గీత పారిశ్రామిక సహకార సంఘం చైర్మన్ మండ వెంకన్నగౌడ్ చెప్పారు. కరీమాబాద్‌లో గీత కార్మికుల సమక్షంలో బీఆర్‌ఎస్‌కు అండగా ఉంటామని గౌడ సంఘం నాయకులు శనివారం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో నాగపురి సంజయ్‌బాబు, బత్తిని హరి, నాగపురి వెంకటేశ్వర్లు, మండ శ్యామ్, బత్తిని రాజు, నాగపురి కుమారస్వామి, బలరాం, అశోక్, పడిశాల వెంకన్న, పొగాకు సందీప్, విజయ్, గీత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.


మడికొండ: రమేశ్‌కు మద్దతు తెలుపుతున్న ఆటోడ్రైవర్స్ యూనియన్ నాయకులు

మామునూరులో బీఆర్‌ఎస్ ప్రచారం

అరూరి రమేశ్‌ను గెలిపించాలని కోరుతూ గ్రేటర్ పరిధిలోని 43వ డివిజన్ మామునూరులో ఆ పార్టీ నాయకులు శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి రమేశ్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఈదురు అరుణ, బీఆర్‌ఎస్ జిల్లా అధికార ప్రతినిధి అంబాల ఉదయ్‌కిరణ్, మాజీ సర్పంచ్ కుమారస్వామి, యూత్ నాయకుడు వంశీతోపాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏనుమాములలో నమూనా ఈవీఎం బ్యాలెట్‌తో ప్రచారం

దేశాయిపేట : అరూరి రమేశ్ గెలుపునకు వర్ధన్నపేట పరిధిలోని 14వ డివిజన్ ఏనుమాముల గ్రామంలో రైతు సమితి జిల్లా అధ్యక్షురాలు ఎల్లావుల లలితాయాదవ్ ఆధ్వర్యంలో శనివారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నమూనా ఈవీఎం బ్యాలెట్ ద్వారా ఓటు ఎలా వేయాలో ఓటర్లకు అవగాహన కల్పిస్తూ ప్రచారం చేశారు. కార్యక్రమంలో డివిజన్ మహిళా అధ్యక్షురాలు నాగనబోయిన మాధవి, సారం కల్యాణ్, నాయకులు రాజమౌళి, సుధాకర్, పెనుకుల సాంబయ్య, ఏలియా, ఐలయ్య, కుమారస్వామి, మరియ, రాంచందర్, రాజు, అశోక్, విజయ, రాధ పాల్గొన్నారు.

ఎన్నికల తర్వాత కాంగ్రెస్ అడ్రస్ ఉండదు

హసన్‌పర్తి : ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాగరాజు అడ్రస్ ఉండదని బీఆర్‌ఎస్ వర్ధన్నపేట నియోజకవర్గ అభ్యర్థి అరూరి రమేశ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా హసన్‌పర్తి, చింతగట్టు, సుబ్బయ్యపల్లి, ఎల్లాపురం గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. కార్పొరేటర్ దివ్యారాణి, డివిజన్ అధ్యక్షుడు పావుశెట్టి శ్రీధర్, మాజీ కార్పొరేటర్ రాజునాయక్, ఆత్మ చైర్మన్ చంద్రమోహన్, మార్కెట్ డైరెక్టర్ వీసం సురేందర్‌రెడ్డి, చకిలం రాజేశ్వర్‌రావు, నాగరాజు, వల్లాల శ్రీకాంత్, సాయికమార్, రఘోత్తంరెడ్డి, సాగర్, మల్లేశం, శ్రీనివాస్, కృష్ణమూర్తి, అర్జున్, గిన్నారపు రవీందర్, జన్ను కిషన్ తదితరులు పాల్గొన్నారు.

ఒక్క అవకాశం ఇవ్వండి

- బీజేపీ తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి ప్రదీప్‌రావు

కాశిబుగ్గ: తనకు ఎమ్మెల్యేగా ఒక్కసారి అవకాశం ఇవ్వాలని బీజేపీ తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి ప్రదీప్‌రావు కోరారు. ఈమేరకు శనివారం సాయంత్రం 19, 20, 21వ డివిజన్లలోని కాశిబుగ్గ, సాగర్ హోటల్, వివేకానంద కాలనీల్లో శనివారం ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో డాక్టర్ వన్నాల వెంకటరమణ, సముద్రాల పరమేశ్వర్, ఎరుకుల రఘునారెడ్డి, కనుకుంట్ల రంజిత్, కోట సతీష్ పాల్గొన్నారు. కాంగ్రెస్, బీఆర్‌ఎస్ అభ్యర్థులకు ప్రజలు ఓటు వేస్తే నియోజకవర్గంలో రౌడీయిజాన్ని ప్రోత్సహించినట్లేనని బీజేపీ తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి ప్రదీప్‌రావు అన్నారు. 35వ డివిజన్‌లోని గాంధీ బొమ్మ, ప్రభుత్వ హైస్కూల్, శివనగర్ రైల్వేస్టేషన్ వెనుక, మైనార్టీ కాలనీ, పుప్పాలగుట్ట ప్రాంతాల్లో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీజేపీకి మద్దతు తెలుపుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణమాదిగ పాల్గొనే సభను విజయవంతం చేయాలని ఎర్రబెల్లి ప్రదీప్‌రావు పిలుపునిచ్చారు. ఎర్రబెల్లి ప్రదీప్‌రావుకు తమ మద్దతు తెలపుతున్నట్లు పాస్టర్ల సంఘం ప్రతినిధులు తెలిపారు.


ప్రచారంలో మాట్లాడుతున్న ఎర్రబెల్లి ప్రదీప్‌రావు

బీజేపీతోనే వరంగల్ పశ్చిమ అభివృద్ధి


హౌసింగ్‌బోర్డు కాలనీలో ప్రచారం చేస్తున్న పద్మ

- పార్టీ అభ్యర్థి రావు పద్మ

హన్మకొండ: వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని పార్టీ అభ్యర్థి రావు పద్మ అన్నారు. హనుమకొండలోని హౌసింగ్‌బోర్డు కాలనీ, సమ్మయ్యనగర్, కాజీపేట రహ్మత్‌నగర్‌లో శనివారం ప్రచారం నిర్వహించి కార్నర్ మీటింగ్‌లో ఆమె మాట్లాడారు. ఎమ్మెల్యేగా దాస్యం వినయ్‌భాస్కర్ నియోజకవర్గ అభివృద్ధికి చేసింది ఏమీ లేదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం స్మార్ట్ సిటీ, హృదయ్, అమృత్ పథకాల ద్వారా అందించిన నిధులతోనే అభివృద్ధి జరిగిందని వివరించారు. తనకు ఒక్క అవకాశం ఇస్తే ప్రజలకు అందుబాటులో ఉంటూ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. హనుమకొండ హంటర్ రోడ్డులోని క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గంలోని పలువురు యువకులు బీజేపీలో చేరారు.

'అరూరి' మాత్రమే అభివృద్ధి చెందారు

- బీజేపీ వర్ధన్నపేట అభ్యర్థి శ్రీధర్

మడికొండ: పదేళ్లపాటు ఎమ్మెల్యేగా ఉన్న అరూరి రమేష్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయలేదని, అతను మాత్రమే వందల ఎకరాలను సంపాదించుకొని అభివృద్ధి చెందారని బీజేపీ వర్ధన్నపేట అభ్యర్థి కొండేటి శ్రీధర్ విమర్శించారు. ప్రచారంలో భాగంగా మడికొండలో శనివారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాగరాజు రక్తపు టేరులు పారించారని ఆరోపించారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి బన్న ప్రభాకర్, జిల్లా నాయకులు పొనగోటి వెంకట్‌రావు, వర్ధన్నపేట కన్వీనర్ తాటిరెడ్డి రవీందర్‌రెడ్డి, బాలరాజు పాల్గొన్నారు.


మడికొండ చౌరస్తాలో మాట్లాడుతున్న శ్రీధర్

బీఆర్‌ఎస్, బీజేపీలను ఓడించాలి


సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్‌రావు

వరంగల్: ప్రజా సమస్యలను విస్మరించిన అవినీతి, మతతత్వ పార్టీలైన బీఆర్‌ఎస్, బీజేపీలను ఓడించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు తక్కళ్లపెల్లి శ్రీనివాస్‌రావు పిలుపునిచ్చారు. వరంగల్‌లోని అబ్బాస్ ఫంక్షన్‌హాల్‌లో శనివారం జరిగిన పార్టీ వరంగల్ తూర్పు నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. గడిచిన పదేళ్లలో కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వాలు ప్రజల సంక్షేమాన్ని విస్మరించాలని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీతో సీపీఐ ఎన్నికల అవగాహన పెట్టుకుందని, పొత్తు ధర్మాన్ని పాటిస్తూ కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని కార్యకర్తలకు సూచించారు.

రక్తదానం మరొకరికి ప్రాణదానం

విద్యారణ్యపురి: రక్తదానం చేయడమంటే మరొకరికి ప్రాణదానం చేసినట్లని కళాశాల విద్య కమిషనరేట్ స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ డీటీ.చారి అన్నారు. హనుమకొండలోని కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్‌సీసీ యూనిట్, రెడ్‌క్రాస్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో కేడీసీలో రక్తదాన శిబిరాన్ని శనివారం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజారెడ్డి, పింగిళి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రమౌళితో కలిసి శిబిరాన్ని చారి ప్రారంభించి మాట్లాడారు. తలసేమియాతో బాధపడుతున్న రోగులకు అత్యవసర పరిస్థితుల్లోని రక్తం చాలా ఉపయోగపడుతుందని చెప్పారు. కార్యక్రమంలో కేడీసీ ఎన్‌సీసీ ఆఫీసర్ లెఫ్టినెంట్ డాక్టర్ ఓంకార్, ఎన్‌సీసీ 10వ తెలంగాణ బెటాలియన్ అధికారులు, మేజర్ సుహాస్ కదం, సతీష్, అధ్యాపకులు డాక్టర్ ఆలువాల సంజీవయ్య, డాక్టర్ మల్లయ్య, డాక్టర్ రమేష్, సత్యనారాయణ, విజయపాల్‌రెడ్డి, రమణారావు, ఎన్‌సీసీ సీనియర్ కేడెట్లు పాల్గొన్నారు.


రక్తదానం చేస్తున్న ఎన్‌సీసీ కేడెట్లు

పోలింగ్‌పై అవగాహన

మడికొండ: మడికొండలోని ఏకశిల పాఠశాలలోని విద్యార్థులకు పోలింగ్‌పై శనివారం అవగాహన కల్పించారు. పాఠశాల డైరెక్టర్ గౌరు సువిజ ఆదేశాల మేరకు ఎన్నికల ప్రక్రియను 4రోజులుగా ప్రిన్సిపాల్ భిక్షపతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల చైర్మన్ గౌరు తిరుపతిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, మంచి నడవడిక, సమాజం, దేశం పట్ల సేవానిరతి కలిగి విలువలతో కూడిన బాధ్యతలను అలవర్చుకోవాలని సూచించారు. వైస్ ప్రిన్సిపాల్ దీపక్‌కుమార్, ఉపాధ్యాయులు సాంసన్, రొయ్యల మౌనిక, ఉపాధ్యాయలు, సిబ్బంది పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌ను బొంద పెడితేనే అభివృద్ధి


హన్మకొండ: ఓటు అభ్యర్థిస్తున్న నాయిని రాజేందర్‌రెడ్డి


కాజీపేట: ఏఐసీసీ అధికార ప్రతినిధి డాలీశర్మను సన్మానిస్తున్న నాయకులు

- కాంగ్రెస్ వరంగల్ పశ్చిమ అభ్యర్థి నాయిని రాజేందర్‌రెడ్డి
- అభివృద్ధిలో నియోజకవర్గం వెనుకంజ
- ఏఐసీసీ అధికార ప్రతినిధి డాలీశర్మ

హన్మకొండ: సాధించుకున్న తెలంగాణలో పేదల అవసరాలు తీరాలన్నా, అభ్యున్నతి చెందాలన్నా బీఆర్‌ఎస్‌ను బొందపెట్టి, కాంగ్రెస్ పార్టీకి పట్టం కడితేనే సాధ్యమవుతుందని కాంగ్రెస్ వరంగల్ పశ్చిమ అభ్యర్థి నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. ప్రజాదీవెన యాత్రలో భాగంగా 10వ డివిజన్‌లోని పోస్ట్ ఆఫీసు నుంచి రాయపుర చమన్, యునాని ఆస్పత్రి, న్యూరాయపుర, ఉజిలీబేస్, కాపువాడ, మచిలీబజార్ మీదుగా హనుమాన్ టెంపుల్ వరకు శనివారం ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన సంక్షేమ పథకాలు, ఇప్పుడు బీఆర్‌ఎస్ ఇస్తున్న పథకాలను ప్రజలు ఒకసారి బేరీజు వేసుకోవాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేయనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు శోభనబోయిన కుమార్‌యాదవ్, కార్పొరేటర్ వెంకటేశ్వర్లు, గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ అజీజ్ ఖాన్, నాయకులు నసీం జహాన్, రమణరెడ్డి, నజీర్, మంద రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో పశ్చిమ నియోజకవర్గం వెనుకంజ

కాజీపేట: పదేళ్లుగా అధికారంలో ఉన్నప్పటికీ వరంగల్ పశ్చిమ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లోనూ వెనుకబడేలా చేసిన బీఆర్‌ఎస్ అభ్యర్థి దాస్యం వినయ్‌భాస్కర్‌ను ఓడించి చేతి గుర్తుకు ఓటేసి కాంగ్రెస్ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డిని గెలిపించాలని ఏఐసీసీ అధికార ప్రతినిధి డాలీశర్మ కోరారు. కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోరుతూ కాజీపేట మండల కేంద్రంలోని పలు కాలనీల్లో శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్, విజయశ్రీ రజాలీ, సుంచు అశోక్, గుంటి కుమారస్వామి, ఎండీ.అంకూస్, వేణు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఎదిగిన కొద్దీ ఒదిగే ఉంటా..


న్యూశాయంపేటలో మాట్లాడుతున్న దాస్యం వినయ్‌భాస్కర్


బాలసముద్రంలో ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ముస్లింలు

- బీఆర్‌ఎస్ వరంగల్ పశ్చిమ అభ్యర్థి దాస్యం వినయ్‌భాస్కర్

హన్మకొండ: ఏ స్థాయికి చేరుకున్న తాను ఎదిగిన కొద్ది ఒదిగే ఉంటానని బీఆర్‌ఎస్ వరంగల్ పశ్చిమ అభ్యర్థి దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. హనుమకొండ గాంధీనగర్, అశోక్‌నగర్‌లో శనివారం జరిగిన కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ముందు వరుసలో భాగాన నిలిపినట్లు చెప్పారు. నిత్యం జనం మధ్యలో ఉంటూ ప్రజల కోసం సేవ చేస్తున్న తనకు మరోసారి సేవ చేసే అవకాశాన్ని కల్పించాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు, కార్పొరేటర్ నల్ల స్వరూపరాణి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు. గౌడ కులస్తులకు అండగా ఉంటానని దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. హనుమకొండ బాలసముద్రంలోని బీఆర్‌ఎస్ జిల్లా కార్యాలయంలో తెలంగాణ గౌడ సంఘం ఆధ్వర్యంలో గౌడ బంధువుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది.

28న వరంగల్‌కు కేసీఆర్

ఎన్నికల ప్రచారంలో పాల్గొనడానికి బీఆర్‌ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ వరంగల్ నగరానికి వస్తున్నారని దాస్యం వినయ్‌భాస్కర్ తెలిపారు. హనుమకొండలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అంతకుముందు బీజేపీ ఓబీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోరబోయిన రాజయ్య తన పూర్వాశ్రమం బీఆర్‌ఎస్‌లో చేరారు. సమావేశంలో రాష్ట్ర ఖాదీ బోర్డు చైర్మన్ మహమ్మద్ యూసుఫ్ జాహీద్, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జ్ మర్రి యాదవరెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ తాళ్లపల్లి జనార్దన్ గౌడ్ పాల్గొన్నారు.

మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట

మైనారిటీల సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్దపీట వేశారని వినయ్‌భాస్కర్ అన్నారు. బాలసముద్రంలోని బీఆర్‌ఎస్ జిల్లా కార్యాలయం ఆవరణలో ముస్లిం మైనారిటీల ఆత్మీయ సమ్మేళనం శనివారం జరిగింది. అనంతరం ప్రచారం నిర్వహించారు.

31వ డివిజన్‌లో..

కాజీపేట అర్బన్: 31వ డివిజన్‌లోని న్యూశాయంపేట ప్రజలకు ఎళ్లవేళలా అందుబాటులో ఉంటానని వినయ్‌భాస్కర్ అన్నారు. న్యూశాయంపేటలో నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో కార్పొరేటర్ మామిండ్ల రాజు, మాజీ కార్పొరేటర్ మాడిశెట్టి శివశంకర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

అభివృద్ధికి పాటుపడే వ్యక్తులనే గెలిపించాలి

కాజీపేట: కాజీపేట పట్టణ అభివృద్ధికి పాటుపడే వ్యక్తులకే ప్రజలు ఓటేసి గెలిపించాలని తెలంగాణ విద్యార్థి సేన వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ తిరున హరి శేషు విజ్ఞప్తి చేశారు. కాజీపేట మండలం సోమిడి గ్రామంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనేక సమస్యలకు నిలయంగా మారిన పట్టణ అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ ప్రకటించాలని పలు పార్టీల అభ్యర్థులను కోరారు.

తెలంగాణ ఇచ్చింది సోనియాగాంధీయే

నయీంనగర్: ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమాన్ని గొప్ప మనస్సుతో అర్థం చేసుకొని అనేక ఒడిదుడుకులు, అడ్డంకులు, అవాంతరాలు, కష్ట నష్టాలు ఎదురైనప్పటికీ సాహసోపేత నిర్ణయం తీసుకొని తెలంగాణను సోనియాగాంధీ ఇచ్చారని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు, యాదవ సంఘం అఖిల భారతీయ జాతీయ ప్రధాన కార్యదర్శి మేరుగు బాబు యాదవ్ తెలిపారు. హనుమకొండ ప్రెస్ క్లబ్‌లో శనివారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రజలను వంచించి, మోసం చేసి స్వలాభం కోసం రాష్ట్రాన్ని నిండా ముంచిందని విమర్శించారు. కార్యక్రమంలో బంక సంపత్‌యాదవ్, బంక సరళ, బింగి సతీష్, నల్ల సత్యనారాయణ, మొగిళి, కుమార్, సాగర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు వడ్డెర కులస్తుల మద్దతు

కాజీపేట: వడ్డెర సంఘం సమస్యలపై స్పష్టమైన అవగాహనతో పాటు పలు అంశాలను తమ మేనిఫెస్టోలో చేర్చడాన్ని హర్షిస్తూ రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి వడ్డెర కులస్తులు ఓటేసి గెలిపించడానికి సిద్ధంగా ఉండాలని సంఘం వ్యవస్థాపకుడు పల్లపు సమ్మయ్య పిలుపునిచ్చారు. కాజీపేట మీడియా పాయింట్ ఆవరణలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్‌కు మద్దతుగా ముద్రించిన కరపత్రాలను ఆవిష్కరించారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు బొంత అయిలయ్య, పల్లపు నవీన్, గుంజ కిట్టు, వెంకన్న, గుంజె రాజు, రాకేష్, శ్రీనివాస్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు జ్వాలాతోరణం

హన్మకొండ కల్చరల్: కార్తీక మాసాన్ని పురస్కరించుకుని భద్రకాళి దేవాలయంలోని భద్రేశ్వరాలయంలో ఆదివారం సాయంత్రం జ్వాలాతోరణం నిర్వహించనున్నారు. ఈమేరకు నిర్వాహకులు తెలిపారు.

సహస్ర మోదక గణపతి హోమం ప్రారంభం

కాజీపేట: కాజీపేట స్వయంభూ శ్వేతార్క మూలగణపతి దివ్యక్షేత్రంలో నిత్య సహస్రమోదక గణపతి హోమాన్ని ఆలయ వైదిక కార్యక్రమాల నిర్వాహకుడు అయినవోలు సాయికృష్ణ శర్మ శనివారం ప్రారంభించారు. ఆలయంలో కార్తీక మాసోత్సవాలు జరుగుతున్న నేపథ్యంలో హోమం నిర్వహించి సిద్ధి, బుద్ధి సమేత గణనాథుడికి నిత్య కల్యాణం జరిపించారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకుడు అయినవోలు రాధాకృష్ణ శర్మ, కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నిత్యాన్నదానం ప్రారంభం

కాజీపేట రూరల్: కాజీపేట జంక్షన్‌లోని హరిహర పుత్ర శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయంలో గురుస్వాములు, అయ్యప్ప మాలధారులు శనివారం నిత్య అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈనెల 25నుంచి డిసెంబర్ 28వ తేదీ వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని ఆలయ కమిటీ సభ్యులు వారు తెలిపారు.

సమాజ శ్రేయస్సుకు క్లినికల్ రీసెర్చ్

హన్మకొండ కల్చరల్: సమాజ శ్రేయస్సు కోసం క్లినికల్ రీసెర్చ్ ఉపయోగపడుతుందని, అందులో విద్యార్థుల పాత్ర ముఖ్యమైనదని హనుమకొండ వాగ్దేవి ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చల్లా శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. 62వ నేషనల్ ఫార్మసీ వారోత్సవాలను పురస్కరించుకుని ఎంజీఎం ఆస్పత్రి, వాగ్దేవి ఫార్మా –డీ డిపార్ట్‌మెంట్ సంయుక్త ఆధ్వర్యంలో హనుమకొండ రాంనగర్‌లోని వాగ్దేవి ఫార్మసీ కళాశాల ఎమర్జింగ్ ట్రెండ్స్, ఛాలెంజ్ అండ్ గ్లోబల్ అపర్చునిటీస్ ఇన్ క్లినికల్ రీసెర్చ్‌పై శనివారం వర్క్‌షాప్ నిర్వహించారు.